శ్రీ



కర్ణానందదాయిని

—:○:—

అను గ్రంథము

విశాఖపట్నంజిల్లా, అనకాపల్లివాసుండగు

బి. బాలాజీదాసునిచే

వ్రాయబడి

అనకాపల్లి

శ్రీ వేంకటరమణవిలాస ముద్రాగారంబున

ముద్రింపించి ప్రకటింపబడినది.

మొదటికూర్పు 500 ప్రతులు.

1911

Registered Copy-right

Price 0-6-0 దీనివెల 0-6-0

శ్రీ

కర్ణానందదాయిని

-:o:-

అను నీ గ్రంథము

విశాఖపట్నంజిల్లా అనకాపల్లివాసుండగు

బి. బాలాజీదాసునిచే

వ్రాయబడి

అనకాపల్లి

శ్రీ వేం[illegible]విలాస ముద్రాగారంబున

ముద్రింపించి ప్రకటింపబడినది.

మొదటికూర్పు 500 ప్రతులు

1911

Price 0-6-0 దీనివెల 0-6-0

పీఠిక.

చదువరులారా!


నేను పెక్కుచోట్ల హరికథామధ్యంబున రసవంతంబులగు పద పద్యంబుల నుపన్యసింప నవి కొందఱు చెట్టివారైనను హాస్యాస్పదంబగు పద్యంబులవిని వ్రాసి యిమ్మని బాధించుచుండిరి. అంత యుగధర్మమిట్టిది యని యెంచి కాలమునంతయు మొనరింప నీవిధంబున వ్రాసితిని. ఇందుగల పద్యంబులు కథాంతరమందప్పుడప్పుడు నుపయోగింపవచ్చును. మఱియు నిందు నక్కడక్కడ దోషములున్నచో చక్క జేసి యుపయోగించెడి భారము చదువరులపై విడిచితిని.

అనకాపల్లి,
విశాఖపట్నంజిల్లా.

బుధజనవిధేయుడు,
బీ. బాలాజీదాసుడు.

ఈదిగువనుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి వాసుండగు బీ బాలాజీదాసునకు వ్రాసినవచ్చును.

			రూ. అ. పై.
1	నలచరిత్రము	... ...	0—6—0
2	ప్రియంవద	... ...	0—6—0
3	హరిశ్చంద్ర	... ...	0—6—0
4	సీతాకళ్యాణము	... ...	0—6—0
5	ద్రౌపదీమానసంరక్షణము	... ...	0—6—0
6	సూరదాసుచరిత్రము	... ...	0—4—0
7	జయప్రద అనగా పురూరవచరిత్రము	...	0—6—0
8	హరికథాయితిహాసమంజరి మొదటిభాగము	...	0—4—0
9	డిటో.	రెండవభాగము అచ్చులోనున్నది ...	0—4—0
10	గయోపాఖ్యానము	డిటో. ...	0—6—0
11	కర్ణానందదాయిని	... ...	0—6—0
12	బాలసుందరచరిత్రము మద్ది రంగనాయకవిరచితము.		0—4—0
13	సారంగధర సూరాబత్తుల సూర్యనారాయణగారివిరచితము.	...	0—6—0
14	కుచేలచరిత్రము సుదర్శనదాసవిరచితము	...	0—8—0
15	కణ్ణన్ చరిత్రము	డిటో. ...	0—8—0



శ్రీ



కర్ణానందదాయినీ

—:○:—

శా॥ శ్రీవైకుంఠులు కంచుకంబు గరనీరేజంబులన్గొట్టరా ।
శైవాస్త్రాంతకవైరిసూదనునిచే చెండావలన్వేవ ప ।
ద్భావక్షోణము బంతియన్నభ్రమచేరిన్ హస్తముంజాచి బల్ ।
తీవిప్పట్టినయట్టి పూవిల్లుతండ్రిన్గొల్తు మోహార్థినై ॥

జారప్రౌఢ—అన్యాపదేశము

గీ॥ పథిక ! పుస్తకధర ! కొంతవడినిలుపుము ।
వైద్యశాస్త్రమా ? గణితమా ? వైద్యశాస్త్ర ॥
మైన నాయత్త ।గుడ్డిది యన్యదేశ ।
గమనుడయ్యెను నాభర్త గణితమైన ॥

ఉ॥ అయనలేదు గ్రామమున నత్తయు మామయు నిద్రనొందినా ।
రాయలమాచినన్గకుండను మాతనయుండు నిద్రలో ।
నీయడు పీనబాధలిక నేభరియింపగజాల వేగర ।
మ్మాయిటుబీరపాదుదరి మానవముదాలిచి దాగియున్న బూ॥
చీయనిబిల్చె జారపరసీరుహనేత్ర రహస్యభావలన్ ॥

మూర్ఖప్రభుదర్శనలాభము-అన్యాపదేశము

కం॥ మానుగదూరమునల్లన ।
గానుండుటజూచి తేటికరియనుభ్రమచే ।
దానముగోననానక్తిని ।
బూనిగతోలోవ దున్న పోతయ్యోరుడా ।

భర్తవిూవమందున్న జాదిని చేపలబట్టువాడు యెరచేపలమీద కట్టి మీనయ్యాయను విటునకన్యాపదేశంబున పొమ్మని సూచించుట.

ఉ॥ మోసముగల్గు వేముఱలిపొమ్ము భవత్పదసంబుచేర పే।
రాసవహించి యాత్మభవయాతనచేతను వచ్చితీవు నా।
కోసమురాకు నీకు బ్రతికూలుడు నాయధికారివచ్చె నం।
తోసముగా భవత్ప్రియులతో గమనింపుము మీనమిత్రమా॥

అన్యాపదేశములు.

ఆ॥ సీ॥ మాలకాకులార! యీలపురుగులార!
కొంగలార! గుడ్లగూబలార!।
వాయిమూసివినుడు కోయిలపల్కెడి।
మధురమైన పంచమస్వరంబు॥

చ॥ మలయగిరిన్వసించు పెనుబ్రాకులు గంధపుచెట్టు స్పర్శనా।
పొలువునుదాల్చి యెల్లరకుమోదమొసంగును వేయివత్సరం।
బులు నివసించినప్పటికి బొంగువెదుళ్లకు దత్సువాసన।
ల్గలుగవు కారణంబగయుగా దమలోపలసారముండమిన్॥

ఉ॥ మాయురె మౌనమూనుటలు మానివచింపుమి నేడు పంచమ
స్థాయిని లేనిచో పరభృతంబని నిన్నెఱుగంగ నేర్తురే।
ఆయాయెడ మానవుల్వటమహీజమునన్వసియించియున్న యా।
వాయసకోటిలోన సితవైఖరిలీలజరించు కోకిలా!॥

ఉ॥ నీకువివేకమున్నగన నేర్తువు సద్గతివేమమున్నచో।
లోకులునిన్ను సాధువులలోగణియింతురటంచు నక్కటా।
యాకులమేయుచుంజలము నానుచు మౌనముదాల్చి కాయము।
న్భీకరమైనగడ్డమును బెంచిచరింతువు వెఱ్ఱిఛాగమా!॥

చ॥ పునుగు జవాజి కుంకుమము పూసినచస్తవతోడనున్న వ।
వనయున సెల్ల మోదమునమద్దునస్నానము సేయజాది నీ।
తనువలరూపవాసనల దాల్పనటంచు విలాశయుంబులో॥

మానుగు మనుఁటివజ్జుడు మున్నె లిఖంచెను నల్వ మీాకులం ।
బున జనియించువారలకు బ్రాహ్మిక లాభము లేదు కాశా ।

ఆ॥ వె॥ బూఁతపిల్లిగడ్డ పూజలోవాడు ।
చంద్రు చిన్నదైననుర్విజనులు ।
గార్ధభవృషణంబు గనుటకొప్పదై ।
యున్ననేమి నిప్రయోజనంబు ।

ఉ॥ కుమ్మరిగడ్డపారగొని. గొబ్బునఁద్రవ్వి ఖరంబుమీాదవం ।
బ్రమ్మునఁ దెచ్చి తత్పాదయుగమ్మున ద్రొక్కి త్రొక్కి చా
క్రమ్మునఁ బైచి త్రిప్పి యనలమ్మునదగ్ధమొనర్చి పిట్టిక ।
ట్టమ్ములకైన నేగడువిచారము నొందుట లేదుగాని హా ।
స్త్రమ్మునఁబట్టి మానినులు చట్టున మొట్టుదురందుచేత డం ।
దమ్ములతమ్మిలో జలకణంబుగతిం దటియించుచుండెనా ।
బమ్మకుమారు లీనులపవాదము లెప్పుడుచేసినారొ కో ।
పమ్మున స్త్రీలకిట్టి యులవాటొనరించెను తామ్రపాత్రమా॥

రిఫారమర్చనంగతి.

సీ॥ బొట్టుఁదీమాపింగు జట్టునాపేరింగు ముందరఁదాపింగు మురియు
చుండు । పాపుకుగోయింగు సారాయిఁద్రింకింగు వీధుల రోలింగు
వెలయుచుండు । సదులకు పైరింగు మదవతులలుకింగు పకపక
లాఫింగుబరపుచుండు । కనుసంజ్ఞవేకింగు గరితతో స్పీకింగు కర
ములషేకింగు జరుపుచుండు । సందులవాకింగు సతులకై వెయి
టింగు ప్రక్కవాస్లీపింగు ప్రబలుచుండు । శాలు స్ట్రాకింగు కైకట్టి
టేకింగు యున్నవో సీకింగు లలరుచుండు । సహాసహాకేకింగ నం
జడియాటింగు సిగరెట్లస్మోకింగు చెలగుచుండు । వింతగా నరోడింగు
జంతులషూటింగు లలశార్దుఁ ప్లేయింగు నెఱపుచుండు

గీ॥ ఇట్టికర్మ్యలొనర్చుచునెవరికెన్ను ।
వారుగానక పెద్దలపగిదివళులు।

పాడుబొమ్మలనర్చింపగూడదంచు ।
పలుకుదురుకొంతమందిరిఫారమర్సు ॥

సీ॥ తమకులాచారపద్ధతులెల్లవిడనాడి పరమహర్షముగరిఫార్మర్సుమెంటుల రూమునకరుదెంచి రూపులనర్చించి యెలమిబట్లకన్నతో నెన్నలెంటు । బ్రాంది పుస్కి బీరు వైను బీఫ్ముక్క లిమ్నేడ్లు సోడా కోడిగుడ్లు వాంటు । అరివుచ్చుకొనికోడ్డులనుజోగుచు న్యాయసుందరీమణులవాసులకువెంటు ।

గీ॥ సరససల్లాపములరాత్రిజరిపివచ్చి ।
రంగుకోటులువేసిమీటింగుజేసి ।
పాడుబొమ్మలనర్చింపగూడదంచు ।
పలుకుదురుకొంతమంది రిఫారమర్సు ॥

ఉ॥ సామలపాటవిన్న మదిచంచలమవునికసానిమేళముల్ ।
మామెడటంచు సత్సభలమాటలనాడుచువేముఖుంగులన్ ।
బూని పలీధివేళ నటబోయువధూటులమోహపానకం ।
బానురిఫారమర్లగన నద్భుతమయ్యెమమిత్రరత్నమా ।

త్రాగుబోతుల లక్షణము.

సీ॥ దానముచెప్పు రాధాకుమారునిపోల్కి నెరిగంతులిడు ఆంజనేయుపోల్కి । గుటుకవిద్దుకబోవుకుంభకర్ణునిపోల్కి । [illegible] దిద్దాల్లు పందిపోల్కి । అతిమధుకోక్తులనాడు [illegible]ముల పోల్కి [illegible] దిమ్మరుచునుండు కాకిపోల్కి । వేసర ముఖుల గాంచి [illegible]వణుపోల్కి కొంటెతపముసేయు [illegible]పోల్కి ॥

గీ॥ కల్లుసారాయిలును బ్రాందియొల్లునుండిన ।
[illegible]ట్టి నాడీవిధంబునసాచరించు ।
అన్యులెఱుగనేరరు తెలియుగలట్టి ।
త్రాగుబోతులవారలాడంబురాహ్హ ॥

ఝుంఝూటి—త్రిశ్రగతి.

బ్రింగ్, బ్రింగ్, బ్రింగ్, టాడి, విత్, మటన్, పకోడి ॥బ్రిం॥
వెరి, గూడ్, టు, బాడి, డోంటు, ఫర్ గెట్, మైలేడి, ॥బ్రిం॥
ప్లీజ్, ప్లీజ్, కమిన్, షట్, ది, డోర్, ఆఫ్, ది, హాట్
ఎండ్, బిగ్, చిమ్నిపుట్, హియరాఫ్టర్, వుయి, షల్, మీట్ ॥బ్రి॥
సీ, సీ, మై, బ్యూటి, డిసీజల్, మై, పార్టి,
వుయి, మస్ట్, ప్రే, ఆల్మయిటి, ఇటీజ్, అవర్, డ్యూటి ॥బ్రిం॥
ఈచ్, టేక్, కన్, పన్, డోస్, డోంట్గో, బియాండ్డి, ప్యాస్
ఐ, యామ్, కింగాఫ్, మెడ్రాస్, కైండ్లి, సే, టు, బాలాజిదాస్ ॥బ్రి॥

నహుషుని చరిత్రము.

ఉ॥ బలశాసనుడు బ్రహ్మహత్యంబున మున్ను యోగస్థుడై బిసమున
దాగియుండ। నహుషమహారాజు నయమున శతమేధములుచేసి
యింద్రత్వమునువహించి। అన్నిభోగంబుల ననుభవింపుచు శచీ
దేవిని గోరగా దిగులుతోడ। తరుణి సురగురుతోడ నరవరు దు
శ్చింత విన్నవింపగ మునివిభుడుసూచి।
గీ॥ ముందు పురుహూతు పల్లకిన్మునులు మోయు।
చుండదాను మాయిలు సేరుచుండగాను।
యేనతనికడ కరుగుట నెఱుగననుచు।
వార్త బంపుమనంగ నవ్వారిజాక్షి॥
గీ॥ కబురు బంపగ నహుషుడు గౌతుకమున।
బల్లకినియెక్కి తపసుల బట్టుమనిన।
మునులు సర్పోభవాయని మోయుచుండ।
సంతముగ గొండచిలువయై క్రిందబడియె॥

వీణచేబూనివచ్చిన బ్రాహ్మణుని గొల్లవాడుచూచి.

ఉ॥ (గొల్ల) కాశికిబోతివో బమడ కాయిడిదెస్తివో
(బ్రా) కాదువీణ।

(గొ) యబ్బోశిరో నేను దానిగని బోల్పగి నేస్తు తు కాదు కామునీ।
వాశిగమాడుతా వదియున్నైనను బూనికనూదుఃవినాయనెన్।
బేళలమైనగానరుచి వీసమెఱుంగరు మూఢమానవుల్॥

నారదుడు లక్ష్మినాలోకించి.

మ॥ వనితా! దాతల మందిరంబులవసిన్వాసార్హమైయుండగా।
చని లోభిష్ఠుల చెంతనుండుటది నీచంబన్న శ్రీయిట్లనెన్।
దనయా! సన్నతి చుల్కనన్ గనిరి దాతల్లోభి పూజ్యంబుగా।
గనె.గానన్ పరియింతు వానిగృప లోకంబందు గానప్రియా॥

నార-కం॥ జగతిని లోభులు గౌరవ।
ముగ జూచెదరంచు మోదమున నేగెదవౌ।
మగువా! వన్నెచెడున్పర।
గగ రాగినిజేరు పసిడికైవడి దలపన్॥

పడచుపెండ్లమును ముసలిమగడుచూచి.

ఉ॥ ఇంతిరో! పెండ్లికాలమున నిచ్చిన సొమ్ముడుగంగరాదు పూ।
బంతిరో। నీవయింగలుగు భ్రాంతియుబోదు శరీరమందు ర।
వ్వంతయుశక్తిలేదు పరమాత్మునిపై మదినిల్వబోదు నీ।
తంతువుతోడనైనను శతాబ్దములీభువినుండు గోమలీ॥

అత్తకోడండ్రజగడము—లక్ష్మీ సరస్వతులు.

సీ॥ వనజమందిరిభారతినిజూచి నినునుపాసనజేయువారు నాసదనము
నకు।రాకతప్పదుగాన నీకుగౌరవము లేదనిపల్క వాగ్దేవి యత్త
నుగని। నీవున్నచోటను నేనులేకుండిన పశుసమానులనుచు బ
లుక దమ్మి। చూలి విలోకించి మాలి తల్లులపోరు వారింప నూ
హించి వారిగాంచి।

గీ॥ కలహమొందుట మీకిదిఘనముగాదు।
తలపనిరువురకును హెచ్చు తగ్గు లేదు।
గాని మీరున్నచోట నజ్ఞానమున్న।

సార్థకము లేదుచూడ యథార్థమిదియె ।

ముసలివానికి పెండ్లిజేయ నూహింపనెంచిన బాలిక తోడిబాలికతో.

ఉ॥ నీరజగంధి నాదు జననీజనకుల్ ధనకాంక్షచేత సం।
సారసుఖంబెఱింగి మనసంతసయ మొందక నక్కటక్కటా ! ।
పేరిమినొక్క వృద్ధునకు బెండిలిసేయగ నన్ను నెంచి యు।
న్నారు మరాళరాజగమనా ! ధనధాన్యమహత్వమెట్టిదో ।

వైదికిసరసము,

గీ॥ అఖిలవేదాధ్యయన శుద్ధమైన నాయ ।
ధరమునకు నంటుదోసమ్ము దగలనీకు ।
కొఱుక నీక్షిచ్చగిలదేని కులుకులాడి ।
యెడమచెవి గొఱుకుమా దీనికొగ్గునెంచ ॥

హరికథలలో చుట్టలుగాల్చువారికింగలలాభము.

చ గురువరనృత్యగీతములు గొబ్బున వారవధూశిరోమణుల్ ।
జరుపగ కాగడల్గొనిన చాకలులేకురితంబొనర్చి యట ।
కరణిని బుట్టిరో దెలుపగా వలెనన్న గురుండువల్కె నా ।
దరమున సత్కథల్ జరుగ తావుల జుట్టలుగాల్చువారలే ।
ధరరజకాళియై కొరవిదయ్యములై జనియింత్రు వాసవా ! ।

లోభివానిని దర్శింప గలిగినట్టి యాదరణ.

సీ॥ ప్రేమతో నాప్రభువేమిచ్చెనంటిరా యూరనుండుటకునై చేర నిచ్చె । చలిచేతవడకుచు వలువలేదన్నంత కదువడి చేతులు ముడవనిచ్చె । ముష్టికై పొన్నూరు బోయి క్రమ్మఱరాగ దరిలగొట్టక నింట జొరవనిచ్చె । కడుడప్పిచేడస్సి గంజిబోయుమటన్న బావిలోపలనీరు ద్రావనిచ్చె ॥
గీ॥ ఇట్టిత్యాగినిజూడబో మితనికితడ ।
సాటిగాకన్యులిగతి నలువగలరె ।

సరసగుణసముదాయ సజ్జనవిధేయ ।
త్యాగవిజితరాధేయ సద్భాగధేయ ।

కలియుగ హరిదాసులసంగతి.

చ॥ సరసతసున్న తెల్పుటకు సాహితిశూన్యము సజ్జనాళిపై ।
గురుతు హరి భక్తి దైవమునుగొల్చుటనాస్తి శిరోజపుంజము ॥
ల్వొరివిగదిద్దివేషములువేయుచు మోరలనెత్తి వీధులం ।
దిరిగెడి దాసులెట్లు భవదీయపదంబుగా గందుఁరీశ్వరా ॥

సీ॥ బాజారుమాటలి పదపద్యములువ్రాసి తగని గర్వమునొందు దాసుడొకడు । ధనముసంపాదించి దానికె వార కాంతలకు సమర్పించు దాసుడొకడు । విధవలదరిజేరి వేబూటకములాడి ద్రవ్యమార్జించెడి దాసుడొకడు । తనకధ పండితుల్వినదగినదని యాత్మస్తవంబొనరించు దాసుడొకడు । కోర్టులో వాదించి పార్టీలపైని పద్యముల్లల్లి చదివెడి దాసుడొకడు । తనకులస్థులచెంత తగని టప్పాల్గొట్టి తగుమెప్పునొందెడి దాసుడొకడు । సభకు బటమునకు సాష్టాంగముగ మ్రొక్కి త్రాగిలేనగలేని దాసుడొకడు । బట్టతెరువుదెచ్చి దిట్టంబుగానప్పుదీసి చెప్పకనేగు దాసుడొకడు ।

గీ॥ తక్కినటువంటి దాసులలెక్కసేయ ।
నేల యిటువంటివారు నీలీలబాడి ।
ద్రవ్యమార్జించుటయెగాని ధర్మవర్త ।
నంబుమానిరి శాశ్వతానందరూప ॥

కలియుగపురుషులస్థితి.

గీ॥ జగములేలెడి మేటిరాజన్యులైన ।
ధనముగలవారలైన విద్వాంసులైన ।
దీనులయిన సత్పురుషజ్ఞానులైన ।
స్త్రీలకడ బూరుషులు బానిసీలుగారె ।

ఉ॥ మానవుగాంచు మంత్రులల మూఢశిరోమణులౌ వకీళ్లవి।
జ్ఞానములేనికక్షిదార్లపసత్యమనీషులమీన్న మర్త్యులం।
గాసిలిపెట్టు ఖంటులనుకొంపవహించవని నేలజేడులా।
ఫీసునగూడియున్న నిరుపేదలకార్యము లెట్లు బాగగున్।

ఇద్దరుభార్యలుగలవానియవస్థ.

గీ॥ ఒకనికిద్దరుపెండ్లములున్న బ్రతుకు।
వీధిలోనుండు నొకదానివిసువవలయు।
పడుచుసతి తెల్లవెండ్రుకల్పెట్టిలాగ।
వృద్ధసతి నల్లవెండ్రుకల్పెరికివేసె॥

మూర్ఖులు—భోగకాంత.

కం॥ ఎవ్వనికని నీవిప్పుడు।
నవ్వితివో దెల్పు వారనారీ! యన నా।
ముగ్గురిలోపల మూర్ఖుం।
డెవ్వండో వానిజూచి యేనవ్వితనెన్॥

చేను—సత్సభ.

గీ॥ పచ్చికయు దూలగుండ వెంపలియు నాది।
పసికిరానట్టి మొక్కలబట్టిలేయు।
నేలనందంద వెలితియై నికరమైన।
పొలముపోలిక నీసభ వెలసె నహహా॥

అల్లరలేనిసభ.

గీ॥ శలవుదినముల నుద్యోగికలముపోల్కి।
నాటకంబున కావు నాగలివిధంబు।
అమవసంబున కంసాలియాయుధంబు।
సరణి చేష్టావశిష్టమై సభ వెలింగె॥

నిద్రాదేవినికల్పించి బ్రహ్మయిచ్చినవరము.

సీ॥ సత్కథల్ వినువారి సన్నిధిజేరుము జూదర్లపొత్తుకై జూడకమ్మ।
అలిత విద్యాభ్యాసకుల గూడియుండుము త్రాగుబోతులమది దల

...న్మ! ఇక మొనర్చెడివారి జతగూడియుండుము చోరుల వెంట ....కమ్మ! పరస్త్రీలగమనించు వారితోఁగలియుము పరధనా...ముల కేల్చట్టకమ్మ!

గీ॥ ఇటుల జెప్పితినని మది వేరించకమ్మ!
నావచనములు మదినిడి నడుచుకొమ్మ!
...ఖ మొనవ్రుజమ్ము సద్గతిఁ జాచుకొమ్మ!
...లనిమమ్ము మూదేవిభువికిబొమ్మ!

దైవధ్యానమొనరించి మేలొందిన లేడి.

చ॥ వలలను వేటకుక్కలను పార్శ్వములందిడి వెన్కనాదవా!
వలమును బెట్టి వ్యాధుడును ...ముం...గాచియుండ గూ!
వలు...కాళ్ల జట్టి గ...రించి దొడం...పాదమా!
...లేన... శకుబారు... నేమియొనర్తు దిక్కునా!
కిలసెవ...య్య నత్కరుణ నేలగదయ్య త్రిలోకనాయకా॥

మ॥ ...రీతిఁ కురంగి దైవమునులోఁ...చ...గా నంత ద...
...ణ...నర్షము రాగ బావకుడు వేజల్లారె నా వ్యాధునున్!
ఘనని...తము చేతగూలె విదపన్నాలేయ కానీకమున్!
...నె సారంగము ...ంచె నీశ్వరకృపాసారంబుచే సౌఖ్యమున్॥

వృద్ధపతి—వధువునతి సంభాషణ.

తే॥ గీ॥ నాతిరో! పూర్ణచం...ద దేనాసు...ఖంబు!
తెలుపు మింపమె పడమూరుకికలుసుమ్ము!
ఔను శశిముఖు...మాట యోనెఱుగుదు!
నేను పద్మాక్షి నాటనా నేరమేమి॥

సంసారులలో అంకలాడి.

గీ॥ అతడు సుందరుడఖిలవి...ధికుండు!
మిగుల నేర్పరి సరసుడు దగినవాడు!
గాని యొక లోపము చ్చోటగలదు ...డకు!
...కలినవాడయ్యె పోలతిమిన్న॥

అప్రమాణస్తుతి.

సీ॥ శతహరిశ్చంద్రభూవరుడు రాజ్యము సేయుకాలమందెచ్చోట నూలి
తివు। నలమహీంధవుడు విన్నాణంబుగా వసుంధర నేలనెచ్చోట
దాగితివు। పృథుచక్రవర్తి పృథ్వీపాలనము సేయ నేప్రదేశంబు
నసిగ్గితివు। పాండవాగ్రజమహీపాలుడుర్వీపాలనము సేయ నెచ్చో
టసమసితివు।

గీ॥ కలియుగంబున విచ్చేసి ఖలులఁడాసి।
కలిమిదనము సేయ తుద నరకమునఁద్రోయ।
నీకెతగుఁజమ్మ నాదరిరాకుమమ్మ।
అప్రమాణమ్ము బుధులకాద్యగ్రహమ్ము।
మోక్ష[illegible]పోనడెంటుకొంపనీనుగరించి.

ఉ॥ గాల[illegible] జేసి వేష[illegible] గ్ర[illegible]లాగిసత్కీర్తి నెంబరల్।
[illegible] పాడ్యమునంతమంచు వే।
[illegible] జేసి పిత్త[illegible] లాగి[illegible] మూసవుప్రోవిడెంటు కం।
కీల్గిలిలవిస్తరిల్లి [illegible] లక్షియ నో రమా।
లోల! [illegible] నూన్నసమర్థులెవ్వరీ।
కాలము[illegible] బీదవారిపై।
జాలి[illegible] యము లేనిచో ప్రజా।
పాలక[illegible] ది దురాత్మభంజనా!॥

కం॥ ధరనేజంటులమని మెం।
బరులిచ్చిన సొమ్ముదాచి పంపక కంప్నీ।
దొరగారురకీదుల నే।
మరి పంపగ లేనటంచు మాయలబన్నన్।
ఘనతనొందను ద్దేసించిన మూర్ఖులనంగతి.

ఉ॥ ఆరయబొట్టబించిగన నతునముంగనరాని గాన।
విన్నాగచన ప్రశస్త కవితారనమానగలేని మూర్ఖులి।
ద్ధారుణిలో సభాస్థలిని దంభమునొందనుపన్యసించి బం।

గారు మొదల్చినాములిడగ్గె కొనువారికి గొప్పవచ్చునే ॥
పతి పరకాంతారతుండని చింతించెడికులాంగన.

కం॥ ఇరవునగలవస్తువులె ।
వ్వరికిచ్చినగాని తీయార్పుప్రాణార్భకటా ! ।
వరుడు తనహృదయమున్ బర ।
తరుణులకుంధారవోయ దాళగవశమే ॥

గీ॥ ధరణి నత్కథల్ విన్నంతవఱకు నెదను ।
మనమునీరీతి నడిచినమంచిదనుచు ।
తొలగివచ్చియునా బుద్ధి ద్రోతురకట ! ।
చక్కగా బూదెలోబొర్లుకుక్కపోల్కి ॥

పొడుము—సానిపాప.

గీ॥ పొడుమునకు సానులకు సరిపోల్పవచ్చు ।
లాలనము సేయనత్తిపైనోలలాడు ।
నిఖిలద్రవ్యంబుమాపును నిద్రచెఱుపు !
అవని రసికులు రెంటినినరయగలరు ॥

చ॥ వలవనికాంతకై తిరుగువాడొకమాల ధనంబుగల్గినన్ ।
వలసినవస్తువుల్గొననివాడొకమాల సభాంతరంబులన్ ।
వలవనిదప్పులన్వెతకువాడొకమాలడుగాక నూరికి ।
న్వాలపలనిల్లుగట్టుకొని యేలుచునుండెడివాడు మాలడే ॥

సంగీతవాంఛలేనిమనుజుడు.

గీ॥ పసులకును బాములకు బసినిసువులకును ।
గానమానందకరమని ఘనులుపల్కి ।
రట్టిగానమందాసక్తి బుట్టనట్టి ।
మానవుడు మానవుడుగాడు ప్రమానుసముడు ।

సన్యాశియను పేరుగలవేశ్య చెలికత్తెనుజూచి.

కం॥ కన్యావినుమిటుడెల్పెద ।
మాన్యతతో నన్నుగూడు మనుజులవర హా

స్వస్యస్వార్థము చేకొని ।
నన్యాయులకేయుకున్న నన్యాసీనట ॥
పెద్దలమనను వెన్నకన్న మెత్తన.

చ॥ ఘనసనవనీతమున్ మృగువుగాభువినెంతురు దానికన్న న।
జ్జనహృదయంబు హెచ్చనుచు జాలెద గారణమేమియంటిరా।
తనకు విపత్తువచ్చునెడ దగ్ధముగాగలదేక మన్య జీ।
వనములు గష్టముల్పడ ద్రవంబగుగా దె ద్వితీయమోశివా! ॥

మ॥ లలితార్థగ్రహణ ప్రచండ కవితాలంకారులౌ వారి ముం।
దలలందుయ్యాలలూగుచుండు కవితాతన్వీమణీ! నేడు నీ।
కు లభించెంగద దైవయోగమున మూర్ఖుండున్ రసంబన్న నా।
వలకుంబో యెడివాడు దైవగతిదప్పన న్శక్యమే ప్రోడకున్ ॥

గీ॥ కామముల బాల్యదశయందు గాళ్లనత్తి ।
యౌవనంబున మొలపైకినివ్వటిల్లి ।
ముసలితనమున నోటను మొనసియుంట ।
సహజమిది యెల్లజీవులాచరణమరయ ॥

ఉ॥ చిత్రజుఘాటికోర్వక నిశీధిని రమ్మని వ్రాసితీవు నీ।
యత్తయు నీటజాడ సరయుంగలదట్టిదె తోడికోడలో ।
బిత్తరి! నినుగంటు మునుపే వరడీసినకత్తి చూడగా ।
గత్తులబోను నీగృహము కంజదళేక్షణ! యెట్లుపత్తునే ॥

అమాయకపుభర్త—గయ్యాళియగుభార్య సంభాషణ.

మ—గీ॥ అన్నముడకలేదేమి పాపాత్మురాల! ।
ఆ— పాపి నీతండ్రిగాని నే పాపిగాను ।
మ— చాలుచాలును ప్రేలెదవేలరండ ! ।
ఆ— రండ నీతల్లిగాని నే రండగాను ।
మ— గేస్తుడనియండ్రు గాన నీగృహమునాది ।
ఓసి పోపొమ్ము నాయింటనుండదగవు ।

ఆ— తగినయిల్లాలినోట నింటగలవాక్కు ।
నాదిగావున నిటనుండి నడిచిపొమ్ము ।
మ— గంపగయ్యాళితోగూడి కాపురంబు ।
సలుపుచుండుటకన్నను చావుమేలు ।
ఆ— కొంతనాకేమిలేదు లోకులకువెఱచి ।
కంఠమునగల సూత్రమొక్కటియొవిడుతు ।

లుబ్ధాగ్రేసరులసంగతి.

ఆ॥ గీ॥ లోభివానిసొమ్ము లోలోనవృద్ధియై ।
ఇంచుకైన లాభమెవ్వరికిని ।
లేక క్షీణమౌను లోకంబునంగల ।
బాలవిధవచనులు గూలినట్లు ॥

ఉ॥ ధనమధికంబుగూర్చి తగుదానము భోగముసేయకుండు లో ।
భిని పెనువీపురంచు పృథివింగలపెద్దలు వాడుచుంద్రు కా ।
రణమిలరాల్ప గింజలనురాశియొనర్చుచు నుండుగాసి తా ।
డినునె తదీయబీజవితతిం దలపోయగ్రబాణమిత్రమా ? ॥

నారదుడు శంకరునితో.

సీ॥ ఉత్ప్రేక్షతో బోయమున్నట్టుజెప్పిన నాచురల్లనియొడి టీచరొకడు । ద్రాక్షపాకమున నైతము సెప్ప దాని సింపిలుస్టైలుగావచుప్లీడరొకడు । లలితాంగి రాగమాలాపింపగావిని బేగడ యనెడియుద్యోగియొకడు । అపలయ లేకుండ నాదితాళమువేయ జంపతాళంబను శాస్త్రియొకడు ।
గీ॥ ధరణిలోపలనిటువంటి సరసులుండ ।
సుకవిసంగీత విద్వాంసనికరమునకు ।
కటకటా తగుగౌరవంబెటులగలుగు ।
సంగసంభమదనాశ ! యభ్రకేశ ! ॥

నోరున్నదలగాచును.

మేక సింగముల సంభాషణ.

సిం—గీ॥ ఎవ్వడవు నీవు
మే— మేకల నేలువాడ ।
సిం— నామమెయ్యది
మే— సింబోతు
సిం— నాగృహామునఁ । నేలయుండుట
మే— ఇరువది యేనుగులను ।
పులులునూరింటి నొకసింగమును భుజించి ।
గడ్డమంతయుగొరిగింప గట్టివ్రతము ।
పూనివచ్చితి
సిం— కావుమోపుణ్యమూర్తి ।
అనుచు వాలంబుముడిచి సింహంబుసనియె ॥

దుర్నయపట్నము.

గ్రామస్థుడు బాటసారి ప్రసంగము.

బా—గీ॥ అయ్య ! యీయూరులోన మహాత్ములెవరు ।
గ్రా— తాటిచెట్టులె
బా— పరిమంచిదాతలెవరు।
గ్రా— చాకలులెవగల్బట్టలుచక్క జేసి।
వచ్చిరాత్రినిచ్చుటను
బా— విద్వాంసులెవరు ।
గ్రా— అన్యకాంతలబరవిత్తమపహరింప ।
నెల్లవారలు విద్వాంసు
బా— లేవిధముగ
జీవనము సేయుచుంటిరో జెపుమ సచివ ! ।
గ్రా— విప్రక్రిమిన్యాయముననుజీవించుచుంటి ॥

కాలమహిమ.

సీ॥ మేదినిలో రిఫార్మేషనువృద్ధియై వారకామినుల గర్వంబుద్రోసె। అల్లరైనుమిల్సు ధాన్యముదంచి జీవించుబీదల నోటిలో బెడ్డవేసె। ముద్దుగబాడు గ్రామోఫోనులరుదెంచి గాయకశ్రేష్ఠుల వాయిమూసె। రమణీయమగువట్టి డ్రాములువిచ్చేసి స్కూలుపిల్లల యిండ్లగూలదీసె।

గీ॥ కడుపుజించినవతురజ్ఞానమైన।
లేని హరిదాసులీభువిలోన వెలసి।
గరిటిభాగవతులమంటగలిపినా ।
కటకటా యేమనందు నీకాలమహిమ ।

అవివేకినిజూచి సువివేకి.

సీ॥ వాయుభక్షణజేసి వర్తించుసర్పంబు జలకణంబుగ్రసించు చాతకంబు। మితిలేనియాకులు మెసవునుమేషంబు ధ్యానింపుచుండు నిత్యము బకంబు। అప్పులమునుగు వేళ్లప్పుడు మీనంబు నుదమున గుహనుండు మూషికంబు। బూడిదలోనబొర్లాడు బాలేయంబు వనములో సంచరించును మెకంబు।

గీ॥ ఇన్నిజేసిన మృగముల కేఫలమ్ము।
గలిగె నవివేకులగుమానవులు సతమ్ము।
వ్రతములెన్నిగావింప నిరర్థకమ్ము।
తపమునకు జ్ఞానమే మూలధనమునుమ్ము।

కం॥ భగవంతునిగుణదోషము।
ల గణింపగవశమె లోకులకు గారణమె।
న్నగ ప్రథమ మనంతము బొ।
త్తిగలేదు ద్వితీయమో సుధీజనవినుతా!॥

సీ॥ దైవసృష్టిలోనధరణీశుసంబన్న భరియించె నలదాని పాపభేదు। పాపభేదంచివాడన్న నతనికంకణముగాధరియించె గరళగళుడు। గరళకంఠుని గొప్పగా దలంచినను మావిభుని వానుకినత్తె వెండి

కొండ । వెండికొండను సరుత్వెద్దోఁ భావింప లాభ్యనవెత్తె నా రావణుండు ।

గీ॥ రావణునివంచె కార్తవీర్యార్జునుండు ।
అతినిబడగొల్చెను జమదగ్నితనయుండు ।
జామదగ్నిగర్వముదోలె రామభద్రు ।
డతడు పరమభక్తులమనోలతనుజిక్కె ॥

గోపాంగనాభూపతులప్రసంగము.

ఉ॥ చంపితి భూవిభున్గడు సర్వనుచేమృతినొందె బాలకున్ ।
గొంపనువీడి భీతిగొని గోపతిపురమేగి పొట్టకై ।
కంపుశరీరమర్దిసతికై నవ నృత్యకోటికమ్మి జే ।
వింపమదీయసూనుడల పిటకమా నచ్చినన్న మో ।
హింపగ పాలుచేపి దను వేటకియుంచి దవాగ్నిలో బ్రవే ।
శింపనతండు గాల్పమిని భీయనయిచ్చటజేరి సతి పై ।
గంపను బెట్టి పాల్పెరుగుగొళలమొప్పగ నమ్మియాత్మపై ।
తెంపుననుంటి మానవపతీ ! ఎగపేటికి చల్లచిందినన్ ॥

సీ॥ క్షితిలోననరులకు శతవర్షములు మితంబని యెదరది నిశ్చయంబు గాదు । పసితనంబందొ యౌవనమందొ యౌవనాంతమునందొ లేకవృద్ధదశయందొ । నీటనో జంతువునోటనో పెనుబాము కాటునో శత్రువుపోటువలనో । ఇంటియందో నిప్పుమంటయందో లేక పల్లెయందో గొప్పపట్నమందొ ।
గీ॥ మరణమేరూఢియనినమ్మి మనుజులెపుడు ।
ప్రాణమున్నంతలో దైవపాదపూజ ।
నంబుగావించి శాశ్వితానందపదవి ।
నరగగొనుటయె జన్మకుసార్థకంబు ॥

పరసతీసంగలాభము.

సీ॥ మిత్రాప్తబంధుకళత్రలచేపోటు ధన జనాదరణ నిద్రలకు జేటు ।

రోగముల్దగుల నల్గురిలోన నగుబాటు తమ కులాచారపద్ధతికి లోటు । పరలోకసుఖ దేహబల కీర్తులకునోటు । దానముగకువిన్న దాపునేటు । పరవారువిన్నచో బలువురతోజాటు జనపతిగన దెలిసాలపాటు ।

గీ॥ పరసతులపొత్తు గోరినవారికిట్టి ।
గతులు గలుగక మానవు గానవిట్టి ।
చేష్టలనుమాని భార్యలచెట్టబట్టి ।
వడుచుటయె మేలు దుర్బుద్ధివిడిచిపెట్టి ।

పిల్లి యేనుగులసంభాషణము.

పిల్లి—గీ॥ తలపయినిధూళిదాల్చి యాకులగ్రసింపు ।
చుందువో వారణాధమా ! యూరుబైట
నేను భూపతిశయ్యపై నిద్రజెంది ।
అతడుదినుపాత్రలోన క్షీరాన్న మెపుడు ।
మెసవుచుందును
ఏను— రాజునామీద నెక్కి
విజయదశమినాడరుదెంచువేళ నతని ।
కంటబడుమప్డు నీకెట్టిగౌరవంబు ।
జరుగునో చూడు మార్జాలచక్రవర్తి ।

తీరికలేనియుద్యోగికి భార్య జారిణియైన వానియవస్థ.

గీ॥ ఆలిజారిణియైయుండ వ్యవధిలేక ।
వ్యాపకముగల్గినటువంటి వానిమనసు ।
అన్నమిడవచ్చు పూటకూళ్లమ్మ కట్టి ।
నకుమకొను చిన్నమడిబట్ట పరణినుండు ।

గౌరి—శంకరునితో.

చ॥ అలుగక నాలకింపుము మహానట ! భిక్షుకులాట సాటి భా ।
ములు నను దూఱిరట్టి పనిమానుడు సేద్యముమంచి వృత్తి వే ।

మలయుక నేగి వేశిన రమాప్రియుడుర్విని సీరపాణి నా ।
గలిని యమునుండుదున్న నలకావతి బీభత్సయంబోసంగు మా ।
జల వృషభ త్రిశూలములు వజ్జనెయున్నవి వాటి నారుమో ।
మలకొమరుండు మేవు వల భోజనవస్తులేను దెత్తు నా ।
పలుకులగారవించి యిటుపై కృపిజేయుడటంచుబల్కు బూ ।
ములు యెకిమీడు వల్లెయనుచు న్వ్యవసాయము సేయసీకొనన్ ॥

దుష్టప్రభువర్ణనలాభము.

కం॥ పిల్లల శేషంబులకున్ ।
బెల్లంబని నామముంట విని చీమలు పో ।
వెల్లిన నట్టిఫలంబో ।
కల్లప్రభు నాశ్రయింప గాతత్ఫలమే॥

సాధుసంపర్కము లేనియిల్లు.

గీ॥ వసుధ నేయింట సాధుల పాదధూళి ।
వడునో దానిని ప్రాజ్ఞులుభవనమంద్రు ।
అటులగాకున్న తత్సదమంతరంబు ।
లోపముగ నెంచదగినది కాపులార ! ॥

దుర్జనసంగలాభము.

గీ॥ ఛిద్రనరులతో నెయ్యంబు జేసినట్టి ।
ప్రాజ్ఞులకు గొప్పహాని తప్పకఘటిల్లు ।
వారిఘటమునగల ఛిద్రపాత్రసన్ని ।
భగల కంచుగంటకు దెబ్బతగిలినట్లు ॥

సమాప్తము.

—⁐—

10368